Summary of Friday sermon Huzur-e -Anwar 22 April 2016 (Telugu)

**విరోధ పండితులు అహ్మదియ్యత్ ను రూపుమాపుటకు ప్రయత్నించుచుండిరి, అయినా జమాత్ అభివృద్ధి చెందుచుండెను. వారు ఇప్పుడు కూడ అదే ప్రయత్నము చేయుచుండిరి, కాని అల్లాహ్‌తాలా కోరిక ప్రకారముగా ఆన్ హజ్రత్ (స.అ) సత్యదాసుని ఈ జమాత్ తప్పక అభివృద్ధి చెందును. చెందుచుండును, (ఇన్షాఅల్లాహ్)**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 22.04.2016 తేదిన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము.*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియా, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ఉపదేశించారు.

మానవునికి రెండు విషయాలల్లో సరళత్వము చాలా అవసరమని హజ్రత్ ముస్లిహ్ మవూద్ రజియల్లాహు అన్హు ఒక సంధర్భములో ఇలా ఉపదేశించారు,ఒకటి ఆలోచన, రెండవది పవిత్రమైన మనస్సు. ఆలోచనలు పరిశుభ్రముగా నుండుట వలన స్థిరముగా నుండు పవిత్ర మనస్సు జన్మించును. దీనిని అరబ్బీ భాషలో తన్వీర్ అందురు. తన్వీర్ అనగా మానవునిలో స్వచ్ఛమైన ఆలోచనలు పుట్టించు జ్యోతి. ప్రయత్నముతో పవిత్ర ఆలోచనలు పుట్టించుట తన్వీర్ అనబడదు. ఎల్లప్పుడు మంచి ఆలోచనలు పుట్టు గుణము ఆ మనస్సు లో వుండును. ఆ మనస్సులో తప్పుడు ఆలోచనలు ఎప్పుడు రావు. దీనిని తన్వీర్ అందురు. అల్లాహ్ తాలా అనుగ్రహము, నిరంతరం కృషి వలనే ఈ స్థానము లభించును. హజ్రత్ ముస్లిహ్ మవూద్ (రజి) ఇలా ఉపదేశించారు.

హజ్రత్ మసీహ్ మవూద్ (అ) గారితో నేను స్వయముగా విన్నాను, కొన్ని సంధర్భాలలో ఎవరైన తమరితో ఫికహి విషయాలు అడిగినచో తమరు (అ) మౌల్వి నూరద్దీన్ సాహిబ్ గారిని, లేదా మౌల్వి అబ్దుల్ కరీం గారిని లేదా మౌల్వి సయ్యద్ అహ్సన్ సాబ్ గారిని అడిగి తెలుసుకొండని సూచించెవారు. కాని కొన్ని ప్రత్యేక విషయాలు ప్రస్తావనకు వచ్చినప్పుడు తమరే స్వయముగా సమాధానమిచ్చేవారు. కొన్ని సంధర్భాలలో తమరు ఫలానా మౌల్వి సాహిబ్ ను అడిగి తెలుసుకొ, నా అలోచన ప్రకారముగా ఈ విషయము ఇలా వుండాలి, కొన్ని సంధర్భాలలో నాకు తెలియని విషయముల పట్ల నా స్వభావము ఒక సమాధానము సూచించేది. తరువాత అదే సమాధానము సున్నత్, మరియు హదీస్ నుండి వ్యక్తమయ్యేది.

మానవుని మెదడులో జన్మించు ఆలోచనలన్ని స్వచ్ఛమైనట్లైతే దానిని తన్వీర్ అంటారని హజ్రత్ ముస్లిహ్ మవూద్ (రజి) ఉపదేశిస్తున్నారు, ఆధ్యాత్మిక అభివృద్ధి కొరకు స్వచ్ఛమైన ఆలోచన చాలా అవసరము. అంతేగాక ఆధ్యాత్మిక అభివృద్ధి కొరకు భక్తి మరియు ఆత్మ పరిశుభ్రత కూడ అవసరమే. తన్వీర్ సంబంధం మెదడుతో నున్నట్లే భక్తి సంబంధం హృదయముతో నుండును. సాధారణముగా కొందరు మంచిని మరియు భక్తిని ఒకటిగనే భావిస్తారు. కాని మంచి అనగా మనము చేయు, లేదా చేయతలంచిన మంచి కార్యము. భక్తి అనగా మానవుని లో ఇకముందు జన్మించు ఆలోచనలన్ని పవిత్రమైనవిగా నుండుట. అనగా ఆలోచన సంబంధం మెదడుతో నుండును. దీనిని తన్వీర్ అంటారు. మన కోరికలు ఎల్లప్పుడు పవిత్రతను కల్గివుండుట దీనిని భక్తి అంటారు.



Scanned by CamScanner

దీని సంబంధము హృదయముతో నుండును.ఏ వ్యక్తి అయితే పవిత్ర ఆలోచనశక్తి మరియు హృదయభక్తిని పొందునో అలాంటివారు చెడుకార్యముల నుండి దూరముందురు. చెడుకార్యముల నుండి దూరముండు వ్యక్తి అల్లాహ్‌తాలా అనుగ్రహమును పొందును. హజ్రత్ మసీహ్ మవూద్ (అ) కొన్ని సాధారణ విషయముల పట్ల ప్రశ్నించు కొందరిని ఇతర పండితుల వైపు పంపేవారు, కాని కొన్ని సంధర్భాలలో చిన్న చిన్న ప్రశ్నలు ఎదురైనప్పుడు తమరు పండితులకు శిక్షణనిచ్చేవారు.

ఖాజి అమీర్ హుస్సైన్ సాబ్ ఇలా ప్రస్తావించారు, నేను మొదట్లో సాధారణ పరిస్థితులలో ప్రయాణములో కసర్ నమాజ్ చేయరాదని భావించేవాడిని.కేవలము యుద్ధ సమయంలో పీడనము కల్గునను భయముతో కసర్ నమాజ్ చేయాలి తప్ప మిగతా సమయాలలో కాదు. ఈ విషయము పట్ల ప్రథమ ఖలీఫా గారితో సుదీర్ఘ చర్చ జరిగింది. హజ్రత్ మసీహ్ మవూద్ (అ) గారి వ్యాజ్యము గురుదాస్‌పూర్‌లో నున్న సమయంలో నేను కూడ అక్కడికి వెళ్లినానని ప్రస్తావిస్తు ఖాజి సాబ్ ఇలా వివరిస్తున్నారు. ఒక రోజు జుహర్ నమాజ్ సమయంలో హజ్రత్ మసీహ్ మవూద్ (అ) నన్ను నమాజ్ చేయించమని ఆదేశించారు. నాకు ఈ రోజు నమాజ్ చదువించు అవకాశం వచ్చింది కనుక కసర్ నమాజ్ చేయించక పూర్తి నమాజ్ చేయించాలని ధృడముగా నిశ్చయించుకున్నాను. నా ఈ చర్య వలన హుజూర్ అలైహిస్సలాం సరియైన తీర్పు ఇత్తురు. నేను నా మనస్సులో ఇలా నిశ్చయించుకొని నమాజ్ చదువించుటకు సిద్ధమైతిని, ఇంతలోనే హుజూర్ అలైహిస్సలాం గారు నా కుడి వైపు నుండి నా దగ్గరకు వచ్చి ఖాజి సాహిబ్ రెండు రకాతులే చేయింతురు కదా? అని నా చెవిలో అనిరి. అప్పుడు హుజూర్ రెండు రకాతులు చేయింతునని నేను సమాధానమిత్తిని. ఆ రోజు నా మనస్సులో గల సందేహాలకు సమాధానం లభించింది. అప్పటి నుండి నేను నా ఆలోచనను విరమించుకున్నాను.

హుజూర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా ఉపదేశించారు, హజ్రత్ మసీహ్ మవూద్(అ) వివిధ సంధర్భాలలో ఫిక్హా విషయాలను వివరిస్తుండేవారు, ప్రతి విషయాన్ని తెలుసుకొనుటకు పండితల వద్దకు వెళ్లండని చెప్పేవారు కాదు. తమరు స్వయముగా ఎన్నో విషయాలు వివరిస్తుండేవారు, ఇలా వివిధ సంధర్భాలలో వివరించిన ఫిక్హా విషయాలను క్రోడికరించి పాకిస్తాన్ ప్రచురణ శాఖ ఫిక్హతుల్ మసీహ్ అను పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఇలాంటి సున్నితమైన విషయాలను తెలుసుకొనుటకు జమాత్ సభ్యులు ఈ పుస్తకాన్ని తప్పక కొనుక్కోవాలి. సయమం లభించిన్నప్పుడు నేను కూడ ఈ విషయాలు వివరింతును.

జుమా నమాజ్ తో అసర్ నమాజ్ కలిపి చేసినచో జుమా నమాజ్ కు మొదల గల సున్నత్ నమాజ్ తప్పక చేయాలి. దీని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వివరణ ఇస్తూ ఇలా ఉపదేశించారు, ఒక స్నేహితుడు ప్రయాణంలో నా వెంట వున్నాడు, అప్పుడు నేను నమాజ్ జుమా మరియు అసర్ నమాజ్ కలిపి చేయించితిని, జుమాకు మొదలు గల సున్నత్‌లు కూడ చదివితిని. ఈ రెండు విషయాలు వాస్తవమే, నమాజ్‌లు కలిపి చేయడం వలన సున్నత్‌లు వదిలివేయబడును, కాని రసూలే కరీం సల్లల్లాహు అలైహివసల్లం జుమాకు మొదలు గల సున్నత్ నమాజ్ తప్పక చదివేవారు. అందువలనే నేను ప్రయాణంలో సున్నత్‌లు చదివాను, చదువుతాను.దీనికి కారణం ఏమనగా జుమా నమాజ్ కు ముందు గల సున్నత్‌లకు ఒక ప్రత్యేక స్థానము గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రయాణ సమయంలో ఒక్కోసారి జుమా నమాజ్ చదివేవారు, కొన్ని సార్లు వదిలేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రస్తావిస్తున్నారు.



Scanned by CamScanner

మానవుని జీవితంలో వ్యక్తిపరమైన మరియు జాతిపరమై సంతోషాలు కల్గుతాయి. ఇలాంటి సంధర్భాలలో కొందరు అతిశయోక్తి ప్రదర్శిస్తుంటారు. కాని ఈ కాలంలో మనకు నిజమైన ఇస్లామి బోధనలు నేర్పుటకు అవతరించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రతి చిన్న విషయం ధార్మిక, ప్రాపంచిక విషయం ఏదైనా సరే ఎలా వ్యవహరించాలని మనకు మార్గదర్శనము చేసినారు. ప్రాపంచిక సంతోషాలు కల్గినప్పుడు ఎలా వ్యవహరించాలి అనే దాని గూర్చి తమరు చూపిన మార్గాన్ని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇలా ప్రవేశపెట్టారు. విక్టోరియా రాణి ఉత్సవవేడుకల సంధర్భమున లైటింగ్ (దీపాలంకరణ) కు అనుమతించారు. దేశ, రాజకీయ అవసారల దృష్ట్యా, వెలుతురు అవసరమున్నచోట వృధా ఖర్చు కాకుండ సాధారణ పద్ధతిలో దీపాలంకరణకు అనుమతించారు.

హజ్రత్ ఉమర్ (రజి) గారి కాలంలో కూడ వెలుతురు కొరకు దీపాలంకరణ చేయడం జరిగింది, మసీదులో పవిత్ర ఖురాన్ పఠనము, ధార్మిక గ్రంథ పఠనము చేయుదురు కనుక ఆ ప్రదేశంలో చాలా వెలుతురు అవసరం. ఇస్లాం ధర్మములో మానవులకు లబ్ది చేకూర్చే రీతిలో వేడుకలు జరుపుకోవడం మనం నిత్యం చూస్తున్నాము. ఉదా॥ బక్రీద్ పండగ, ఈ సంధర్భముగా బీధవారికి కుర్బాని మాంసం పంచబడుతుంది. ఈదుల్‌ఫితర్ ఫిత్‌రాన డబ్బుతో బీధవారికి ఆర్థిక సహాయం చేయబడుతుంది. వేడుకలు,ఉత్సవాలు జరుపుకొను సంధర్భాలలో దేశ మరియు ప్రజల ప్రయోజనము దృష్టియందుంచుకోవాలని ఆదేశించనైనది. కొన్ని సంధర్భాలల్లో తమరు మాకు బాణసంచ కాల్చుటకు అనుమతించేవారు, దీనితో పిల్లవాల్లలో ఉత్సాహము కల్గును, అంతేగాక గంధకము వలన గాలిలో గల క్రీములు మరణించి వాతావరణము శుభ్రమగును. దీనితో ఇస్లాం ధర్మం మా బాల్య కోరికలను తీర్చుకొనుటలో అవరోధం కాదని, దేశ ప్రజలతో కలిసి వేడులు జరుపుకొనుట వలన దేశం తో దేశ ప్రజలతో పిల్లవాల్లకు ఒక సంబంధము ఏర్పడను. కావున సమయానుకూలముగా మధ్యేమార్గమునవలంభిస్తూ ఎన్ని వేడుకలు జరుపుకున్న అభ్యంతరం లేదు. అందుచే ఇస్లాం బోధనల మరియు దేశ చట్టమును అనుసరిస్తూ మనం ఈ కార్యములు జరుపుకోవాలని బాల్యము నుండే పిల్లలకు బోధించాలి.

హజ్రత్ ముస్లిహ్ మవూద్ (రజి) తమ బాల్యపు రెండు సంఘటనలు ఇలా ప్రస్తావించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ముల్తాన్ వెళ్లి యుండిరి. తమరి వెంట నేను కూడ వున్నాను. తిరుగు ప్రయాణంలో తమరు లాహెూర్ లో ఆగినారు. ఆ రోజుల్లో అక్కడ మోమ్ బత్తితో చేసిన బొమ్మలు ప్రధర్శించబడుచుండెను. షెఖ్ రహ్మతుల్లాహ్ సాహిబ్ గారు ఈ ప్రదర్శన చూడదగినదని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారిని ఆహ్వానించారు. కాని హుజూర్ (అ) నిరాకరించిరి. ఆ తరువాత షేఖ్ సాహిబ్ నన్ను కూడ ఆ ప్రదర్శనను చూచుటకు రమ్మని ఆహ్వానించారు. ఆ ప్రదర్శనను చూపించమని నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారితో పదే పదే కోరినాను. నా కోరిక ప్రకారముగా హుజూర్ (అ) గారు నన్ను ఆ ప్రదర్శన కు తీసుకుపోయినారు. ఆ ప్రదర్శన గూర్చి ఎందరో ప్రశంసించారు కనుక తమరు అక్కడికి నన్ను తీసుకువెల్లారు అంతేకాని నా మొండితనము వలన కాదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) వివరించారు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద (రజి) మరో సంఘటన గూర్చి ఇలా ప్రస్తావించారు. ముఫ్తి ముహమ్మద్ సాదిక్ సాహిబ్ గారు లేదా వారి పిల్లల్లో ఒకరు అనారోగ్యమునకు గురైనపడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు వారిని పలకరించుటకు వెళ్లి వస్తున్నప్పుడు సున్‌హరి మసీదు మెట్ల వద్ద ఒక పెద్ద సమూహము తిట్లపురాణము చేయుచుండెను. ఆ సమూహాన్ని చూసి ఏదో మేళా నడుస్తుందని నేనూహించి బండి నుండి బయటికి చూసినాను.



Scanned by CamScanner

అప్పుడు అర్థమైనదేమనగా అది మేళ కాదు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారిని దూషించుటకు ఏకమైన జనం అని. ఆ జనంలో రెండు చేతులు విరిగి పట్టితో మర్‌హమ్ చేయబడిన వ్యక్తి కూడ గలడు. అతడు కూడ ఎంతో ఆక్రోశంతో మిర్జా పారిపోయిందు, మిర్జా పారిపోయిండని ఒక చేయిని మరో చేయి పై కొడుతు నినాదిస్తుండెను.

ఒక వ్యక్తి రెండు చేతులకు మర్‌హమ్ పట్టి కట్టుకొని కూడ అహ్మదియ్యత్ ను నాశనము చేయుదననే భ్రమలో గలడు. ఇది ఎలాంటి శతృత్వమో గమనించండి. ప్రజలు ఖాదియాన్ కు వెల్లకూడదని వ్యతిరేకులు చేయని ప్రయత్నము లేదు, పన్నని ఎత్తుగడ లేదు. ఎందరో ప్రజలు ఖాదియాన్‌ను సందర్శించుటకు సుదూర ప్రాంతాల నుండి ప్రయాణం చేసి బటాల చేరుకునేవరకు అక్కడ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి వారికి మాయ మాటలు చేప్పి ఖాదియాన్ కు వెల్లకూదని అడ్డుకునేవారు. అలాంటి సంఘటలను ఎదుర్కొన్న ఎందరో నేడు జమాత్‌లో గలరు. మౌల్వి అబ్దుల్‌మాజిద్ భాగల్‌పూరి కూడ ఇలాంటి సంధర్భాన్ని ఎదుర్కొన్నవారే. ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి మాయ మాటలు నమ్మి తిరిగి వెల్లినారు. ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి దినచర్య ప్రతి రోజు రైలు వచ్చు సమయంలో స్టేషం వెల్లి ఖాదియాన్ వెల్లాలనుకొని వచ్చువారికి ఖాదియాన్ ఎందుకు వెలుతున్నారు, అక్కడ మీకు ఏమి లభించును, అక్కడికి వెలుతే మీ విశ్వాసము చెడిపోవునని తప్పుడు మాటలు చెప్పి తిరిగి పంపేవారు. మౌల్వి ముహమ్మద్ హుస్సేన్ ను గొప్ప పండితునిగా భావించి మౌల్వి సాహిబ్ చెప్పునది నిజమేనని ఎందరో నమ్మేవారు. ఈ చర్యలకు మూలకారణం ఈ పండితులు, వీరు సామాన్య ప్రజలకు అబద్దాలు చెప్పి తప్పుతోవ పట్టిస్తున్నారు.

ఈ పండితులు జమాత్ వ్యతిరేకముగా ప్రయత్నాలు చేస్తున్నారు, అయినా జమాత్ అభివృద్ధి చెందుతుంది. వీరు గతంలో ప్రయత్నించారు మరియు ఇప్పుడు కూడ ప్రయత్నాలు చేస్తున్నారు. కాని అల్లాహ్ భాగ్యము వలన ఆన్ హజ్రత్ సల్లం గారి సత్య దాసుని ఈ జమాత్ అభివృద్ధి చెందినది. అభివృది చెందును. ఇన్షాల్లాహ్.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు కోరుకునే పరివర్తన అల్లాహ్ తాలా మనందరిలో పుట్టించాలని, నిజమైన ముస్లింగా జీవితం గడుపుటకు, మరియు మన ఆలోచనల్లో కాంతి, మన హృదయాలల్లో భక్తి పుట్టించుటకు అనుగ్రహించుగాకా. ఆమీన్

BOOK POST (PRINTED MATTER)

TO,

---------------------------------------------------

---------------------------------------------------

---------------------------------------------------

---------------------------------------------------

---------------------------------------------------



Scanned by CamScanner